
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జనగామ
20
బుధవారం 16, ఆగస్టు 2017





గౌరవ వందనం స్వీకరిస్తున్న విప్



జాతీయ జెండాకు వందనసమర్పణ చేస్తున్న విప్, కలెక్టర్, ఎమ్మెల్యే

జిల్లా అభివృద్ధికి మనమంతా అంకితమవుదామని ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు అన్నారు. 70వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జరిగిన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కలెక్టర్ శ్రీదేవసేన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలో మన రాష్ట్రమే ముందుందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక కరెంట్ కష్టాలు తీరాయని, వ్యవసాయానికి త్వరలో నిరంతర విద్యుత్ అందిస్తామని ప్రకటించారు. జనగామ పట్టణంలో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, పాలకులు, ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజలు కూడా ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

- జనగామ, ఆంధ్రజ్యోతి

అభివృద్ధికి అంకితమవుదాం

- ఇది నిరంతర ప్రక్రియ
- అందరూ సహకరిస్తేనే సాధ్యం
- వ్యవసాయానికి త్వరలో 24 గంటల విద్యుత్
- జిల్లాలో హరితహారం అభినందనీయం
- సీడ్‌బాల్స్ తయారీతో దేశంలోనే అగ్రస్థానం
- 1141 డబల్‌బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు
- దీపావళిలోగా పట్టణంలో ఎల్ఈడీ బల్బులు
- కుల వృత్తులకు ప్రోత్సాహం
- ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు
- జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



పోతరాజు విన్యాసం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



బతుకమ్మతో వస్తున్న యువతి

వివరాలు : 2, 20లో..

అశోక్‌తేజకు సాహితీ పురస్కారం



సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకుంటున్న సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

వివరాలు : 20లో..

రామప్పకు యునెస్కో గుర్తింపు కోసం నివేదిక



ప్రపంచ వారసత్వ సంపదను కాపాడుకోవాలి..

కాకతీయ హెరిటేజ్ ట్రస్టీ, ఇన్‌టాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు

వివరాలు : 7లో..

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



ఓబుల్ కేశ్వాపూర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పూజలు



ఓబుల్ కేశ్వాపూర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

జనగామ రూరల్ : మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్‌లో పద్మావతి గోదాదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, శాసన మండలి ప్రభుత్వ విప్, బోడకుంటి వెంకటేశ్వర్లు సోమవారం ముఖ్య అథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి భావంతో ఈ ప్రాంతం పరిఢవిల్లాలని ఆకాక్షించారు. సకల సౌకర్యాలకు కల్పించి మినీ తిరుపతిగా ముస్తాబు చేస్తున్న ఆలయ కమిటిని అభినందించారు. విద్య, విజ్ఞానం, విలువలతో కూడిన బతుకు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ఉపాధి రంగాలకు నిలయంగా ఈ ప్రాంతం రాణించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, పర్యాటక శాఖ, కల్చరల్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఎఎస్, సర్పంచ్ ధర్మ జయప్రకాశ్‌రెడ్డి, బాలాచారి, రఘు, ఆయల కమిటీ ఛైర్మన్ బుర్రా ఆంజనేయులు, వైస్ ఎంపీపీ బడికె ఇందిర కిష్టస్వామి, రవిశంకర్, శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్ సబ్ పోస్టాఫీస్‌పై ఎగరని జాతీయ జెండా

చిలుపూర్ : ఆగస్టు 15వ తేదీన దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి సంబరాలు జరుపుకుంటుంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన పోస్టల్ శాఖ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేస్తే మల్కాపూర్ గ్రామంలో ఉన్న సబ్‌పోస్టాఫీస్ అధికారులు మాత్రం కార్యాలయం ఎదుట జెండా ఎగురవేయలేదు. ఈ విషయమై సంబంధిత ఇన్‌చార్జి సబ్ పోస్ట్‌మాస్టర్ నర్సింహులును వివరణ కోరగా తమకు జెండా ఎగురవేయాలని ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి సమాచారం లేదని, అందుకే ఎగురవేయలేదని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు.

స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం

జనగామ కల్చరల్: జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో మంగళవారం జరిగిన వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. గత సంవత్సరం సన్మానానికి హాజరైన స్వాతంత్ర్య సమరయోధురాలు నల్ల వజ్రమ్మ ఇటీవల మృతి చెందగా సభలో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేడులకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులు చల్ల రాంరెడ్డి, బాలపాపిరెడ్డి, కోట నర్సింహారెడ్డి, ఠాకూర్ బహదూర్‌సింగ్, ఎడబోయిన సాయిరెడ్డి, మోడం కొమురయ్యను ముఖ్య అతిథి బోడకుంటి వెంకటేశ్వర్లు, కలెక్టర్ శ్రీదేవసేన, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సన్మానించారు.

'ఏకాగ్రతతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు'

చిలుపూర్ : విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ప్రభుత్వ ఉన్నత పాఠశాల శాశ్వత దాత పెద్ది వెంకటనారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పంద్రాగస్టు వేడుకలకు ఆయన హాజరయ్యారు. మొదటగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు రాంచంద్రారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల స్థల దాత నేరేళ్ల ఉమాశంకర్, దుర్గాప్రసాద్, సర్పంచ్ రాజయ్య, ఎంపీటీసీ మంజుల, వార్డు సభ్యురాలు రజిత, ఉపాధ్యాయులు హిమాద్రి, దుర్గయ్య, శ్రవన్‌కుమార్, శైలజ, అరుణ, పద్మజ, సమత, రాజమల్లు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పాలకుర్తి : కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జారుడు స్థంభాన్ని పాకడానికి గ్రామానికి చెందిన యాదవు కులస్తులు ఆనవాయితీగా వస్తుంది. కాగా ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ పాలక వర్గం రూ. 1016 చెల్లిస్తుండగా శ్రీ సోమేశ్వలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం కూడా కొంత చెల్లిస్తుంది. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర గట్టయ్య, సోమన్న, చిలువేరు సోమనర్సయ్య, కొంగరి ఐలోని, కత్తుల యాకయ్య, జిట్టబోయిన యాయ్య తదితరులున్నారు.

రేపటి నుంచి మీజిల్స్, రుబెల్లా నివారణ మందు పంపిణీ

గుండాల : తట్టు, రుబెల్లా నివారణ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాన్ని మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వప్న మాట్లాడుతూ వ్యాక్సిన్‌ను అన్ని పాఠశాలలోని చిన్నారులకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 27 వరకు వేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్, జడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి, డా.భాస్కర్, ఫార్మసిస్ట్ చింతల సత్యానారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కాలె మల్లేశం, మార్కెట్ వైస్ ఛైర్మన్ లగ్గాని రమేశ్, టీఆర్ఎస్, టీడీపీ మండలాధ్యక్షులు బండ రమేశ్‌రెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, పీఆర్ ఏఈ పూర్ణచందర్‌రావ్, ఏఎస్ఐ కర్ణాకర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ గార్లపాటి సోమిరెడ్డి, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు, ఆరోగ్యమిత్ర శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రంగారెడ్డి వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

'మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి'

పాలకుర్తి : విద్యార్థులు మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్సై పద్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి అని తెలియజెప్పే వాల్‌పోస్టర్‌ను అంటించారు. అనంతరం పద్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటు వల్ల అనేక అనార్థాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

పాఠశాలకు బ్యాండ్ పరికరాల బహూకరణ

నర్మెట: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు నర్మెటకు చెందిన గంగం నర్సింహారెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్యాండ్ పరికరాలను బహూకరించారు. ఎంఈవో భగవాన్ మాట్లాడుతూ పాఠశాలకు నర్సింహా రెడ్డి బ్యాండ్ పరికరాలు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ రాజు, ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి, ఉపేందర్, మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ





అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య

చిలుపూర్ : ఆరోగ్య సమస్యలు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన ఇసురం ఎలీషా (32) కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. ఆమెకు భర్త రమేష్‌తో పాటు ఇద్దరు కూతుళ్ళ, కుమారుడు ఉన్నారు. ఎస్సై కరుణాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, దర్యాప్తు అనంతరం ఆత్మహత్యకు గల కారణాలను వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

గరంగరంగా పాలకమండలి సమావేశం

చిలుపూర్ : దేవాలయంలో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమవడంతో పాటు గత సమావేశంలో పాలకమండలి చేసిన తీర్మానాలను అమలు చేయడంలో సంబంధిత ఈవో జాప్యంపై చైర్మన్ మూల నాగరాజుతో పాటు డైరెక్టర్లు తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా ఏర్పాటైన పాలకమండలి రెండోసారి సమావేశమైంది. చైర్మన్ మూల నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి డైరెక్టర్లు గజ్జల దామోదర్, గోలి రాజశేఖర్, సంగోజు మోహన్, వెన్నం మాధవ రెడ్డి, సాదం నర్సింహులు, మాతంగి వెంకటయ్య తదితరులు హాజరై దేవాలయంలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నించారు. చిలుపూర్‌ను నూతన మండలంగా ప్రకటించిన నేపథ్యంలో భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగిందని, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని, కనీసం లడ్డూ ప్రసాదం పంపిణీ చేయడంలో కూడా నిర్లక్ష్యం వహించడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా స్వామివారి శేషవస్త్రాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు, బంగారు ఆభరణాలకు సంబంధించిన వివరాలను పాలకమండలి దృష్టికి తీసుకురాకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఈవో, చైర్మన్, దేవాలయ అధికారులు స్పందించి భక్తులకు దేవాలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది రమేష్, వీరన్న, మల్లిఖార్జున్, డైరెక్టర్‌లు గుర్రపు వెంకటేశ్వర్లు, పోతన రాజబాబు, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో ‘వాల్ ఆఫ్ కైండ్‌నెస్’

జనగామ రూరల్ : జిల్లా కేంద్రంలో భగత్‌సింగ్ యూత్ సభ్యులు ‘వాల్ ఆఫ్ కైండ్‌నెస్’ పేరుతో ఓ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలో లేబర్ అడ్డా, సంజయ్‌నగర్, మునిసిపల్ కార్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ మాట్లాడుతూ ఎవరైనా వారి ఇళ్లల్లో వృథాగా ఉంటున్న వస్తువులను, దుస్తులను ఈ గోడవద్ద వదిలివేయవచ్చని, అదే విధంగా ఎవరికైనా అవసమైన వస్తువులు, దుస్తులు ఇక్కడ ఉంటే ఉచితంగా తీసుకెళ్లవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పండుగ నరేష్, బొట్ల సాయి, అబ్బాస్, పిట్టల సురేష్, వీరస్వామి, గండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సోమన్న ఆలయంలో పల్లకీ సేవ

పాలకుర్తి : శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రావణమాసోత్సవం, కృష్ణాష్టమిని పురస్కరించుకొని మంగళవారం శివపార్వతులు, లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. మహిళలు మంగళహారుతులతో స్వాగతం పలుకుతూ కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

‘విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి’

జనగామ రూరల్: విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం జిల్లా అధ్యక్షుడు వీగోజు నర్సింహాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం 71వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం కార్యాలయంలో జెండావిష్కరణ చేశారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 31వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాకు తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన శ్రీకాంతాచారి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాంబయ్య, పట్టణ అధ్యక్షుడు నర్సింహాచారి, సాతెల్లి రాజు, మైలారం దామోదర్, శ్రీను, మారోజు నర్సింహాచారి, రాములు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.













'బాలయేసు'లో అంబరాన్నంటిన సంబరాలు

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బాలయేసు హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా తహసీల్దార్ వీరస్వామి హాజరవ్వగా, ఉపాధ్యాయులు ఖాజా, రమాదేవి, యాఖూబ్, మల్లేష్, అలీ, భాస్కర్, విజయలక్ష్మి, మాధవి, రాధిక తదితరులు పాల్గొన్నారు.



పిరమిడ్ ప్రదర్శన ఇస్తున్న బాలయేసు విద్యార్థులు

జాతీయ జెండా రెపరెపలు

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- ఉప్పొంగిన దేశభక్తి, జాతీయత

జనగామ ఆంధ్రజ్యోతి: 71వ స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగింది. వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. కలెక్టర్ కార్యాలయంలో జేసీ వనజాదేవి పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఏవో విశ్వప్రసాద్, సీపీవో ఉమామహేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు. మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేయగా కమిషనర్ ఈశ్వరయ్య, వైస్ చైర్మన్ వెంకట్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి పతాకావిష్కరణ చేయగా నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అన్వర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో జరిగిన వేడుకల్లో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరాములు జాతీయ పతాకాన్ని ఎగురవేయగా జిల్లా కార్యదర్శి సీహెచ్. రాజారెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వైకుంఠం, యాదగిరిగౌడ్, అయిలయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో జిల్లా కోకన్వీనర్ మంజుల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మహిళా కన్వీనర్ కావ్య, జిల్లా కోకన్వీనర్ సతీష్, వెంకన్న, గంగాధర్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు. రుద్రమదేవి మహిళా మ్యాక్స్ సొసైటీలో అధ్యక్షురాలు విజయలక్ష్మి జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో సీఈవో లక్ష్మణ్, కవిత, వసంత, దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని గౌతం మోడల్ స్కూల్‌లో పాఠశాల చైర్మన్ రాజిరెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పురుషోత్తం, రాంరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీధర్ పాల్గొన్నారు. గిర్నిగడ్డ ఉర్దూ పాఠశాలలో ముస్లిం మైనారిటీ నాయకులు జమాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఐదో వార్డులో కౌన్సిలర్ లక్ష్మి పతాకావిష్కరణ చేశారు. స్థానిక ఎలక్ట్రికల్, ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ప్రధాన కార్యదర్శి రమేశ్ పతాకావిష్కరణ చేయగా అధ్యక్షుడు చోటే మియా, గౌరవాధ్యక్షుడు ఆరాధ్య, గోపి, విజయ్, బాలాజీ, శేఖర్ పాల్గొన్నారు. పట్టణంలోని విద్యుత్ ఉద్యోగుల సంఘం (327) కార్యాలయంలో సంఘం జిల్లా కార్యదర్శి నరేందర్‌రెడ్డి పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సాంబయ్య, వీరాంజనేయులు, బాలు పాల్గొన్నారు. జిల్లా ఆటోడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ కన్వీనర్ కుమార్ పతాకావిష్కరణ చేశారు. జిల్లా సమైఖ్య పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణకళా మందిర్ వద్ద సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ పతాకావిష్కరణ చేశారు. గ్రెయిన్ మార్కెట్ వద్ద అడ్తిదారుల సంఘం అధ్యక్షుడు వెంకన్న జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ జాతీయపతకాన్ని ఆవిష్కరించగా సభ్యులు పాల్గొన్నారు. జనగామ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో గౌరవాధ్యక్షుడు గోపయ్య పతాకావిష్కరణ చేశారు. ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల చైర్మన్ ఉపేందర్‌రెడ్డి పతాకావిష్కరణ చేశారు. బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్‌రెడ్డి పతాకావిష్కరణ చేశారు.

జనగామ మండలంలో

జనగామ రూరల్ : మండలంలోని అన్ని ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల ముందు సర్పంచులు వెంకటేశం, స్వర్ణలత, మల్లేశం, శంకర్‌నాయక్, కుమార్, రాజేంద్రప్రసాద్, కొమరయ్య, సిద్దిలింగం, ప్రభుత్వ కార్యాలయాల ముందు అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహ్మద్ హషీం, ఎంఈవో కార్యాలయం ముందు మండల విద్యాశాఖాధికారి బద్రుద్దీన్ జెండావిష్కరణ చేశారు. ఓబుల్ కేశ్వాపూర్‌లో సర్పంచ్ జయప్రకాశ్‌రెడ్డి జెండావిష్కరణ చేయగా ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం పాల్గొన్నారు.

గుండాలలో...

గుండాల: మండలంలోని అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వప్న, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ వేణుగోపాల్ యాదవ్, ప్రెస్‌క్లబ్ ముందు అధ్యక్షుడు ఖలీల్, పోలీస్‌స్టేషన్ ముందు ఎస్ఐ పురేందర్‌భట్, సింగిల్‌విండోకార్యాలయం ముందు డైరెక్టర్ సోమిరెడ్డి, కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ కార్యాలయాల ముందు సుధాకర్, రమేశ్‌రెడ్డి, మధన్‌మోహన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సీపీఎం, సీపీఐ కార్యాలయాల ముందు కార్యదర్శులు రాజు, హరిశ్చంద్రు, వివిధ గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నర్మెటలో...

నర్మెట: మండలంలోని అన్ని గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో, పీఏసీఎస్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వ్యవసాయ కార్యాలయాలు, ఐకేపీ, ధనలక్ష్మి గ్రామైక్య సంఘం, ఆటో, జీపు యూనియన్ హమాలీ కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, టీఆర్ఎస్, కాంగ్రెస్, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్కిల్ కార్యాలయంలో సీఐ కరీముల్లా ఖాన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, తహసీల్దార్ శ్రీపతి వెంకటేశంగౌడ్, ఎస్సై వీరభద్రరావు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, టీఆర్ఎస్, మండలాధ్యక్షుడు ఎమ్డీ గౌస్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రాజలింగం, ఏపీఎం రవి, ధనలక్ష్మి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు మల్లమ్మ, నాయకులు సురేష్, రమేష్, అంజయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, హమాలీ, భవన నిర్మాణ సంఘం నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో...

బచ్చన్నపేట: బచ్చన్నపేటతోపాటు గ్రామాలలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బచ్చన్నపేటలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మహేశ్, పీఎస్‌లో ఎస్ఐ భరత్, జీపీ వద్ద సర్పంచ్ పుష్పబాలకిషన్‌గౌడ్, 30 పడకల ఆస్పత్రిలో వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో ఝాన్సీరాణి, పీఏసీఎస్ వద్ద చైర్మన్ రంగారెడ్డి, ఎస్సీ హాస్టల్‌లో వార్డెన్ రజాక్, గోపాల్‌నగర్‌లో జలంధర్, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల గద్దెల వద్ద గంధమాల నరేందర్, బాల్‌రాజు, భవన నిర్మాణ కార్మికుల భవనం వద్ద కేశయ్య, నాగయ్య, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, శ్రీవాణి విద్యాలయంలో సుమలతలు పతాకావిష్కరణ గావించారు. జీపీల వద్ద సర్పంచులు, పాఠశాలల్లో హెచ్ఎంలు జెండావిష్కరణలు చేశారు. విద్యార్థులకు పుస్తకాలు, పాఠశాలలకు ఎల్ఈడీ టీవీలు అందించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో...

దేవరుప్పుల: మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సోమనర్సమ్మ, తహశీల్ కార్యాలయంలో తహసీల్దార్ వీరస్వామి, పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి, ఐకేపీలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సమత, కస్తూర్బా పాఠశాలలో ఎస్‌వో శ్రీదేవి, బాలయేసు హైస్కూల్‌లో ఉపాధ్యాయురాలు రాధిక, శ్రీసాయి ప్రశాంత్ విద్యానికేతన్‌లో ప్రిన్సిపాల్ కృష్ణపాండు, సీతారాంపురం, కడవెండి జీపీల వద్ద సర్పంచులు మల్లేశం, హన్మంతు, మన్‌పహాడ్ పాఠశాలలో హెడ్మాస్టర్ లక్ష్మణ్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

రఘునాథపల్లిలో...

రఘునాథపల్లి: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనిత, జడ్పీటీసీ కార్యాలయంలో జెడ్పీటీసీ శారద, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రంజిత్‌రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ సఫియా బేగం జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆటోయూనియన్, వాటర్ ప్లాంట్‌లో ఎస్ఐ రంజిత్‌రావు, శివకుమార్, బాషమియా జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్, వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ కుమార్‌గౌడ్, బుగ్గయ్య, గోపాల్‌నాయక్, తిరుమల్ నాయక్, ఆటోయూనియన్ నాయకులు రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గ్రామశాఖ అధ్యక్షుడు హరికృష్ణ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎమ్మెల్యే ఆరోగ్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, భాస్కర్, శ్రుజన్, వీరస్వామి, రవి, శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

రఘునాథపల్లి మండలంలో

రఘునాథపల్లి రూలర్ : మండలంలోని మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. వెల్ది మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ ఆఫ్షా కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీమన్నారాయణపురం, వెల్ది, ఖిలాషాపూర్, కోడూరు, కోమల్ల, గోవర్ధనగిరి, మాదారం, మేకలగట్టు గ్రామాల్లో సర్పంచులు సోమలక్ష్మి, మల్లారెడ్డి, అంజిరెడ్డి, గట్టయ్య, ఇందర, సుల్తాన్ విజయలక్ష్మి, వెంకన్న, అనురాధ, కమల జెండాను ఎగురవేశారు.

తరిగొప్పులలో...

తరిగొప్పుల: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. పతీ గ్రామంలో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మహ్మద్ సలీం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రజిత, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చంద్రమౌళి, బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీదేవి, జీపీ కార్యాలయంలో సర్పంచ్ మహిపాల్‌లు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో భగవాన్ నాయక్, కృష్ణస్వామి, ఆర్ఐ వంశీకృష్ణ, వీఆర్వోలు, టీఆర్ఎస్ నాయకులు జగన్మోహన్‌రెడ్డి, లింగం, ప్రభుదాస్, సుధాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద పతాకావిష్కరణ చేస్తున్న జేసీ వనజాదేవి


దేవరుప్పుల తహశీల్ కార్యాలయం వద్ద...


జనగామ బీజేపీ కార్యాలయం వద్ద...


గుండాలలో ప్రెస్ క్లబ్ ఎదుట...


రఘునాథపల్లిలో ఎంపీపీ


బచ్చన్నపేట 30 పడకల ఆస్పత్రిలో...


జనగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద...


జనగామ సీపీఐ కార్యాలయం వద్ద...


మునిసిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి...


నర్మెటలో తహసీల్దార్ కార్యాలయంలో...


జనగామ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వద్ద గౌరవాధ్యక్షుడు పజ్జూరి గోపయ్య...


జనగామలోని నివాసం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

'2019లో తెలంగాణపీఠం కాంగ్రెస్ పార్టీదే'

కొడకండ్ల : 2019లో కాంగ్రెస్ పార్టీదే తెలంగాణ పీఠమని పాలకుర్తి నియోజక వర్గ సమన్వయకర్త జంగా రాఘవరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలమైందన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, మూడెకరాల భూమి అని హామీలు ఇస్తూ రోజులు గడుపుతోందన్నారు. మంత్రులకు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కూడా లేదన్నారు. వేరే పార్టీల నాయకులను భయపెట్టి టీఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఉమ్మెందర్‌రెడ్డి, మండలాధ్యక్షురాలు ఉమ, మురళీధర్‌రెడ్డి, ఉప్పలయ్య, కుమారస్వామి, జగన్నాథం, కృష్ణ, నర్సయ్య, కిరణ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు



స్టేషన్ ఘన్‌పూర్‌లో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



స్టేషన్ ఘన్‌పూర్‌లో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి విజయ రామారావు



లింగాలఘణపురంలో పతాక వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ డాక్టర్ కన్నం నారాయణ



చిలుపూర్ తహసీల్దార్ కార్యాలయంలో కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ గంగాభవాని



కొత్తపల్లి మదరసాలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ముస్లింలు



రఘునాథపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్ : డివిజన్ కేంద్రం స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, కార్యాలయాలు, యువజన, స్వచ్ఛంద, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు అంబరాన్నంటాయి. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఘన్‌పూర్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఆఫీసు వద్ద, అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ పతాకావిష్కరణ చేశారు. గ్రామ పంచాయతీ ఎదుట సర్పంచ్ ప్రతాప్, మార్కెట్ యార్డులో చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేయగా ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, బాలరాజు, గట్టు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

● ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఇన్‌చార్జి ఆర్డీవో మాలతి, ఏసీపీ ఆఫీసు వద్ద ఏసీపీ సంజీవరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు.

● తహశీల్ ఎదుట తహసీల్దార్ సదానందం పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీవో ఆఫీసు వద్ద ఎంపీపీ జగన్‌మోహన్‌రెడ్డి జాతీయ పతాకం ఎగురవేయగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఘన్‌పూర్, శివునిపల్లి మేజర్ పంచాయతీల్లో సర్పంచులు ఇల్లందుల ప్రతాప్, సమ్మక్క, పోలీసు స్టేషన్‌లో సీఐ నరేందర్, ఎక్సైజ్ స్టేషన్‌లో సీఐ ముకుందారెడ్డి, సంక్షేమ గురుకులంలో ప్రిన్సిపాల్ కాళహస్తి, సబ్ రిజిస్ట్రార్ ప్రసూన, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ శ్రీకాంత్, మైనారిటీ గురుకులంలో ప్రిన్సిపాల్ యాకూబ్ అలీ, విద్యాజ్యోతి డిగ్రీ పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఫాదర్ అంబటి బాల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వాసవి క్లబ్, ఆవోపా, ఆర్య వైశ్య సంఘం, లయన్స్ క్లబ్, ఆటో, హమాలీ, గుమస్తా సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

● స్టేషన్ ఘన్‌పూర్ గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జి.విజయరామారావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు ఆరోగ్యం, రవీందర్, మండలాధ్యక్షుడు కట్టయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక సెయింట్ థామస్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ కేసీ జాన్‌బన్నీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, స్వాతంత్ర సమర యోధుల సంస్మరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో...

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. నమిలిగొండ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ శ్రీకాంత్, మైనారిటీ గురుకులంలో ప్రిన్సిపాల్ యాకూబ్ జాతీయ జండాను ఎగురవేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాలు, ఆటో డ్రైవర్లు, ఓనర్లు, హమాలీ సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ నాయకుల వేషధారణలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

లింగాలఘణపురంలో...

లింగాలఘణపురం: 71వ స్వాతంత్ర్య సంబరాలు మంగళవారం ఊరూరా అంబరాన్నంటాయి. వాడ వాడలా మువ్వన్నెల జెండాలు గగనవీధిలో రెపరెపలాడాయి. కుల మత వర్గ విభేధాలు లేకుండా జాతీయ జెండాకు ఐక్యతా రాగంతో వందనాన్ని సమర్పించిన మండల ప్రజలు జాతి ఐక్యతా రాగాన్ని చాటిచెప్పారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బోయిని శిరీషరాజు, టీఆర్ఎస్ పార్టీ వేదిక వద్ద మండల అధ్యక్షుడు నాగేందర్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ తిరుపతి, గ్రంథాలయంలో చైర్మన్ చంద్రయ్య, ఎంఆర్‌సీలో ఎంఈవో చంద్రారెడ్డి, మోడల్ స్కూల్‌లో హెచ్ఎం పుష్పకుమారి, కేజీబీవీలో ఎస్‌వో అన్నపూర్ణ, పీహెచ్‌సీలో డాక్టర్ కరుణాకర్‌రాజు, అంబేద్కర్‌యూత్ ఆధ్వర్యంలో కుంటి రాంచందర్‌తోపాటుగా అన్ని పాఠశాలల్లో సంబంధిత హెడ్మాష్టర్లు, గ్రామపంచాయితీల వద్ద సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన ఆటపోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

జఫర్‌గడ్‌లో...

జఫర్‌గడ్: స్వాతంత్ర్య వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మనోహరచారి, ఎంపీపీ స్వరూప, ఏఈవో సాగర్, ఎంఈవో రాజేందర్, సర్పంచులు, వైద్యాధికారులు వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

కలామ్ విగ్రహావిష్కరణ...

మండలంలోని కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ విగ్రహాన్ని సర్పంచ్ లత, ఎంపీటీసీ సంధ్యారాణి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు అబ్దుల్‌కలామ్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో పయనించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రామకృష్ణ, మల్లారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుపూర్‌లో...

చిలుపూర్ : స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల్లో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ గంగాభవాని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్సై కరుణాకర్, వ్యవసాయ కార్యాలయం ఎదుట ఏవో అనూరాధ, శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయ కార్యాలయం ఎదుట చైర్మన్ మూల నాగరాజులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్వై సురేష్, వీఆర్వోలు ప్రేంసాగర్, కుమారస్వామి, రవీందర్, రాజేశ్వర్, నాగేశ్వర్ రావు, మల్లేషం, వీఆర్ఏలు సత్యనారాయణ, దేవాలయ ఈవో చెరుకు జయశంకర్, సిబ్బంది రమేష్, వీరన్న, స్వరూప, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి సంపత్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు, సర్పంచ్ రాజయ్య, ఎంపీటీసీ సభ్యురాలు మంజుల, వరప్రసాద్ ఉన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల ఎదుట సర్పంచులు సుధాకర్ నాయక్, సమ్మయ్య, వినోద, రాజమహేందర్ రెడ్డి, స్రవంతి, చేరాలు జెండావిష్కరించారు.

పాలకుర్తిలో...

పాలకుర్తి : 71వ స్వాతంత్ర్యది వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో బన్సీలాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భూక్య ధల్జీత్‌కౌర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీలో సర్పంచ్ అంజమ్మ, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ లింగమూర్తి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో హెచ్ఎం సోమయ్య, వెలుగు గురుకుల పాఠశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శీలా, కస్తూర్బాగాంధీలో ప్రత్యేకాధికారి నవీన, టీఆర్ఎస్ కార్యాలయంలో మండలాధ్యక్షుడు నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పోతన సహకార కళాశాలలో ప్రిన్సిపాల్ మొయియోద్దిన్, వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో కూడా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



కొడకండ్లలో అమరవీరుల స్థూపం వద్ద బోసిపోయిన జెండా గద్దె

అమరవీరుల స్థూపం వద్ద ఎగరని జెండా...

కొడకండ్ల: మండలకేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద జాతీయ జెండాను ఎగురవేయలేదు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయి స్వతంత్ర రాష్ట్రంగా అవతరించిన జూన్ 2న మొదట జాతీయ జెండా అనంతరం తెలంగాణ జెండా ఎగురవేయటం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఆగస్టు 15న, రిపబ్లిక్‌డే రోజున ఇక్కడ జాతీయ జెండా ఎగుర వేయకపోవటం శోచనీయమని ప్రజలు అంటున్నారు.

స్వాతంత్ర్య ఫలాలు అందిరికీ అందాలి

ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గడ్ : దేశ స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తూర్పు కోటపై మంగళవారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుటకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆడ పిల్లల పెళ్లిలకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలతో రూ.71,500లు అందించి ఆదుకుంటున్నట్లు చెప్పారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యతో పాటు అనేక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. రైతులను ఆదుకునేందుకు పంట రుణాల మాఫీ, నాణ్యమైన ఉచిత విద్యుత్, రానున్న ఏడాది నుంచి పెట్టుబడి కోసం ఎకరాకు రూ.4 వేలు ఇవ్వనున్నట్టు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు రానున్న రోజుల్లో ఉనికి కోల్పోతామనే భయంతో నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన 11 మంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు. జఫర్‌గడ్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే నూతన బస్సు సర్వీస్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, ఎంపీపీ స్వరూప, వైస్ ఎంపీపీ ఏలియా, జడ్పీటీసీ అరుణశ్రీ, సర్పంచులు స్వరూప, స్వప్న, సావిత్రిదేవి ఎంపీటీసీలు సోమలక్ష్మి, భారతమ్మ, తహసీల్దార్ మనోహరచారీ, ఎంపీడీవో రవీందర్, ఎంఈవో రాజేందర్, ఏపీవో సుబ్రమణ్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను సత్కరిస్తున్న రాజయ్య



ఓబుల్ కేశ్వాపూర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

జనగామ రూరల్ : మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్‌లో పద్మావతి గోదాదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, శాసన మండలి ప్రభుత్వ విప్, బోడకుంటి వెంకటేశ్వర్లు సోమవారం ముఖ్య అథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి భావంతో ఈ ప్రాంతం పరిఢవిల్లాలని ఆకాక్షించారు. సకల సౌకర్యాలకు కల్పించి మినీ తిరుపతిగా ముస్తాబు చేస్తున్న ఆలయ కమిటిని అభినందించారు. విద్య, విజ్ఞానం, విలువలతో కూడిన బతుకు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ఉపాధి రంగాలకు నిలయంగా ఈ ప్రాంతం రాణించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, పర్యాటక శాఖ, కల్చరల్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఎఎస్, సర్పంచ్ ధర్మ జయప్రకాశ్‌రెడ్డి, బాలాచారి, రఘు, ఆయల కమిటీ చైర్మన్ బుర్రా ఆంజనేయులు, వైస్ ఎంపీపీ బడికె ఇందిర కిష్టస్వామి, రవిశంకర్, శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్ సబ్ పోస్టాఫీస్‌పై ఎగరని జాతీయ జెండా

చిలుపూర్ : ఆగస్టు 15వ తేదీన దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి సంబరాలు జరుపుకుంటుంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన పోస్టల్ శాఖ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేస్తే మల్కాపూర్ గ్రామంలో ఉన్న సబ్‌పోస్టాఫీస్ అధికారులు మాత్రం కార్యాలయం ఎదుట జెండా ఎగురవేయలేదు. ఈ విషయమై సంబంధిత ఇన్‌చార్జి సబ్ పోస్ట్‌మాస్టర్ నర్సింహులును వివరణ కోరగా తమకు జెండా ఎగురవేయాలని ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి సమాచారం లేదని, అందుకే ఎగురవేయలేదని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు.

స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం

జనగామ కల్చరల్: జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో మంగళవారం జరిగిన వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. గత సంవత్సరం సన్మానానికి హాజరైన స్వాతంత్ర్య సమరయోధురాలు నల్ల వజ్రమ్మ ఇటీవల మృతి చెందగా సభలో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేడులకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులు చల్ల రాంరెడ్డి, బాలపాపిరెడ్డి, కోట నర్సింహారెడ్డి, ఠాకూర్ బహదూర్‌సింగ్, ఎడబోయిన సాయిరెడ్డి, మోడం కొమురయ్యను ముఖ్య అతిథి బోడకుంటి వెంకటేశ్వర్లు, కలెక్టర్ శ్రీదేవసేన, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సన్మానించారు.

'ఏకాగ్రతతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు'

చిలుపూర్ : విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ప్రభుత్వ ఉన్నత పాఠశాల శాశ్వత దాత పెద్ది వెంకటనారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పంద్రాగస్టు వేడుకలకు ఆయన హాజరయ్యారు. మొదటగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు రాంచంద్రారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల స్థల దాత నేరేళ్ల ఉమాశంకర్, దుర్గాప్రసాద్, సర్పంచ్ రాజయ్య, ఎంపీటీసీ మంజుల, వార్డు సభ్యురాలు రజిత, ఉపాధ్యాయులు హిమాద్రి, దుర్గయ్య, శ్రవన్‌కుమార్, శైలజ, అరుణ, పద్మజ, సమత, రాజమల్లు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పాలకుర్తి : కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జారుడు స్థంభాన్ని పాకడానికి గ్రామానికి చెందిన యాదవు కులస్తులు ఆనవాయితీగా వస్తుంది. కాగా ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ పాలక వర్గం రూ. 1016 చెల్లిస్తుండగా శ్రీ సోమేశ్వలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం కూడా కొంత చెల్లిస్తుంది. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర గట్టయ్య, సోమన్న, చిలువేరు సోమనర్సయ్య, కొంగరి ఐలోని, కత్తుల యాకయ్య, జిట్టబోయిన యాయ్య తదితరులున్నారు.

రేపటి నుంచి మీజిల్స్, రుబెల్లా నివారణ మందు పంపిణీ

గుండాల : తట్టు, రుబెల్లా నివారణ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాన్ని మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వప్న మాట్లాడుతూ వ్యాక్సిన్‌ను అన్ని పాఠశాలలోని చిన్నారులకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 27 వరకు వేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్, జడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి, డా.భాస్కర్, ఫార్మసిస్ట్ చింతల సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కాలె మల్లేశం, మార్కెట్ వైస్ చైర్మన్ లగ్గాని రమేశ్, టీఆర్ఎస్, టీడీపీ మండలాధ్యక్షులు బండ రమేశ్‌రెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, పీఆర్ ఏఈ పూర్ణచందర్‌రావ్, ఏఎస్ఐ కర్ణాకర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ గార్లపాటి సోమిరెడ్డి, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు, ఆరోగ్యమిత్ర శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రంగారెడ్డి వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

'మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి'

పాలకుర్తి : విద్యార్థులు మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్సై పద్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి అని తెలియజెప్పే వాల్‌పోస్టర్‌ను అంటించారు. అనంతరం పద్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటు వల్ల అనేక అనార్థాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

పాఠశాలకు బ్యాండ్ పరికరాల బహూకరణ

నర్మెట: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు నర్మెటకు చెందిన గంగం నర్సింహారెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్యాండ్ పరికరాలను బహూకరించారు. ఎంఈవో భగవాన్ మాట్లాడుతూ పాఠశాలకు నర్సింహా రెడ్డి బ్యాండ్ పరికరాలు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రాజు, ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి, ఉపేందర్, మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.




సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రపంచ వారసత్వ సంపదను కాపాడుకోవాలి

రామప్పకు యునెస్కో గుర్తింపు కోసం నివేదిక

కాకతీయ హెరిటేజ్ ట్రస్టీ, ఇన్‌టాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగావు

వెంకటాపురం(రామప్ప) : ప్రపంచ వారసత్వ సంపదను కాపాడుకోవాలని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, ఇన్‌టాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు అన్నారు. మంగళవారం రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఆయన మాట్లాడారు. రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తింపు కోసం గతంలో నివేదిక పంపించడం జరిగిందని, మరోసారి పూర్తిస్థాయి నివేదికను పంపించేందుకు అమెరికాకు చెందిన ప్రొఫెసర్ ఫిలిప్ బీ వ్యాగనర్ ఢిల్లీలోని జైన్ యూనివర్సిటీకి చెందిన చూడామణి నందగోపాల్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో నివేదికను తయారుచేయడం జరుగుతోందన్నారు. దీనిని ఈనెల 17న హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో సమీక్షించిన తర్వాత యునెస్కో గుర్తింపు కోసం పంపిస్తామన్నారు.


విందు భోజనంలో అధికారులతో కలెక్టర్, ప్రొఫెసర్ పాండురంగారావు

అద్భుత శిల్పకళ సంపద కలిగిన రామప్పకు యునెస్కో గుర్తింపు వస్తే పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట రాష్ట్ర పురావస్తుశాఖ రిటైర్డ్ ఉపసంచాలకుడు రంగాచార్యులు, విజయ, ఫొటోగ్రాఫర్ రాహుల్, సౌమ్యచౌహాన్ తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌తో చర్చించిన పాండురంగారావు

స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి వివిధ శాఖల అధికారులకు విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు కలెక్టర్‌తో రామప్ప యునెస్కో గుర్తింపుపై చర్చించారు. రామప్ప అభివృద్ధికి అన్నివిధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వీపీ.గౌతమ్, ఎస్పీ భాస్కరన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెండోసారి హరితమిత్ర అవార్డును అందుకున్న 'పెద్ది'

నర్సంపేట(వరంగల్ రూరల్ జిల్లా) : హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సివిల్ సప్లయీ కార్పొరేషన్ ఛైర్మన్, టీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్ది సుదర్శన్ రెడ్డి హరితమిత్ర అవార్డును రెండోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం మొదటి, రెండో విడతల్లో నర్సంపేట నియోజకవర్గంలో 2కోట్ల మొక్కలను నాటి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా పెద్ది కృషి చేశారు. హరితహారంలో అత్యధికంగా మొక్కలు నాటినందుకు గాను 2016-17 సంవత్సరాల్లో రెండు పర్యాయాలు హరితమిత్ర అవార్డుకు పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అవార్డు కింద నగదు పారితోషికంతో పాటు సర్టిఫికెట్, షీల్డ్‌ను అందుకున్నారు.


హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న పెద్ది

నర్సంపేటలో సంబరాలు...

పెద్ది సుదర్శన్‌రెడ్డి రెండో సారి హరితమిత్ర అవార్డు అందుకోవడాన్ని హర్షిస్తూ నర్సంపేటలో టీఆర్ఎస్ ప్రతినిధులు, నాయకులు మంగళవారం మొక్కలు, మిఠాయిలను పంచారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ నాయిని నర్సయ్య, టీఆర్ఎస్ నాయకులు పుట్టపాక కుమారస్వామి, మల్యాల రమేష్, మంద ప్రకాశ్, వేముల సాంబయ్యగౌడ్, బైరి మురళి, పాలడుగుల రమేష్, ఎస్‌కే ఇర్ఫాన్, ఠాకూర్ నాగరాజ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు


మొగుళ్లపల్లిలో కేకు కట్ చేస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి

మొగుళ్లపల్లి(జయశంకర్ జిల్లా): జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లభీం విజయలక్ష్మిమల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, జిల్లానాయకుడు చదువు అన్నారెడ్డి, వైస్ ఎంపీపీ చిలుకూరి రాజిరెడ్డి, దుబ్యాల ఎంపీటీసీ రాజేశం, నాయకులు ఆకుతోట కుమారస్వామి, మోరె జయపాల్‌రెడ్డి, ఎర్రబెల్లి పున్నంచందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, బత్తిని శంకరయ్య, బోద్దిరెడ్డి కృష్ణారెడ్డి, వేముల కిరణ్, శివకుమార్, సురేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

కురవి వీరభద్రుడి సన్నిధిలో బీపీ ఆచార్య

ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి

కురవి(మహబూబాబాద్ జిల్లా): మహబూబాబాద్ జిల్లా కురవి శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో తెలంగాణ ప్రభుత్వ ప్రణాళిక సంఘం ముఖ్య కార్యదర్శి బీపీ ఆచార్య మంగళవారం ప్రత్యేక పూజలు జరిపారు. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడానికి జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన వీరభద్రస్వామి దర్శనార్థం కురవి ఆలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆచార్య వీరభద్రస్వామి, భద్రకాళి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనకు దేవాలయ ఈవో రాజేంద్రం వీరభద్రస్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు.

కలెక్టర్‌గా నాడు...

బీపీ ఆచార్య ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన 90వ దశకంలో తరచుగా కుర వి వీరభద్రస్వామిని దర్శించుకునే వారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత తిరిగి వీరభద్రస్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వీరభద్రస్వామిని తలచుకుని ఏ కోరిక కోరుకున్నా ఫలిస్తుందని, వీరభద్రుడు భక్తులకు కొంగుబంగారమని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రీతిమీనా, జేసీ దామోదర్‌రెడ్డి, ఆర్డీవో భాస్కర్‌రావు, తహసీల్దార్ జన్ను సంజీవ, డీటీ శేషగిరిస్వామి, ఆర్ఐ ఫిరోజ్ పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న బీపీ ఆచార్య, మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతిమీనా

పుష్పయాగాన్ని ప్రారంభించిన ఆచార్య..

కేసముద్రం : మండలంలోని తాళ్లపూసపల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రణాళిక శాఖ కార్యదర్శి బీపీ ఆచార్య పుష్పయాగాన్ని ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వాతంత్ర్య వేడుకల్లో అపశ్రుతులు

ఇనుగుర్తి హైస్కూల్లో తిరగబడిన జెండా

నర్సింహులగూడెంలో కొద్ది నిమిషాలకే తొలగింపు

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో జెండా ఆవిష్కరణలో అపశ్రుతులు దొర్లాయి. ఇనుగుర్తి జడ్పీహైస్కూల్లో జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేశారు. తొలుత జెండా తలకిందులుగా ఉందనే విషయాన్ని ఎవరూ గమనించలేదు. అనంతరం జెండా తలకిందులుగా ఉన్న విషయాన్ని అక్కడకు వచ్చిన వారిలో ఒకరు గుర్తించి నిర్వాహకులకు తెలపడంతో వెంటనే కిందికి దింపి సక్రమంగా ఎగురవేశారు.

అలాగే మండలంలోని పెనుగొండ శివారు నర్సింహులగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉదయం ఎగురవేసిన జెండా కొద్ది నిమిషాలకే తొలగించారు. 10.30 గంటల ప్రాంతంలో వెళ్లిన విలేకరులకు జెండా గద్దె ఖాళీగా ఉంది. జెండాను బీరువాలో దాచిపెట్టగా కర్రమాత్రం పాఠశాల గదిలో పెట్టారు. జెండాను ఎగురవేసి సాయంత్రం అవనతం చేయాల్సిన ఉపాధ్యాయులు అప్‌అండ్‌డౌన్ హడావిడిలో ముందే తొలగించడంపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి.


ఇనుగుర్తి జడ్పీహైస్కూల్లో తలకిందులుగా ఎగురవేసిన జెండా


కాట్రపల్లి జిల్లేల్లతండా పాఠశాలలో కిందికి జారిన జెండా

కాట్రపల్లి జిల్లేల్లతండా ప్రాథమిక పాఠశాలలో ఎగురవేసిన జెండా మధ్యా హ్నం వరకే కిందకు జారింది. విషయం తెలుసుకున్న నిర్వాహకులు వెంటనే జెండాను సరిచేశారు.

విద్యుదాఘాతంతో ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ మృతి

వేడుకల్లో వాహనాన్ని వెనక్కి తీస్తుండగా ఘటన

తొర్రూరు(మహబూబాబాద్ జిల్లా): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజున మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్‌కేంద్రంలో మంగళవారం ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ విద్యుదాఘాతంతో మృతిచెందాడు. తొర్రూరు ఎస్సై డి.రమణమూర్తి కథనం ప్రకారం..

జిల్లాలోని నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన మొగులగాని రమేష్ (39) తొర్రూరులో ఓ ప్రైవేట్ పాఠశాలలో బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్డీవో ఆధ్వర్యంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సోషల్ వెల్ఫేర్ పాఠశాల నుంచి విద్యార్థులను తీసుకరావడానికి వెళ్లిన బస్సు వెనక్కి మరలుతున్న క్రమంలో సమీపంలోని హైటెన్షన్ విద్యుత్ వైర్లు నేలకు వాలిఉండడంతో బస్సుకు తగిలాయి.


మృతి చెందిన డ్రైవర్ రమేష్

దీంతో విద్యుదాఘాతంతో డ్రైవర్ రమేష్ కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు ఆటో ద్వారా అతన్ని సమీపంలోని క్లస్టర్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించారు. రమేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.



ఎంపీ కవిత, తదితరులు





గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్

జెండా ఊంచా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ఠ సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

ఉత్తములకు అవార్డులు

స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో మంగళవారం జరిగిన వేడుకలకు ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డు అందజేశారు.

- జనగామ, ఆంధ్రజ్యోతి



బి.పద్మజారమణకు అవార్డు అందజేస్తున్న విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు | మహ్మద్ తహసీన్ | సీహెచ్.మంజుల | మాలతి | ఎం.జయచంద్రారెడ్డి | ఎ.రవికుమార్ | రుక్మిణీదేవి | యాదయ్య



కృష్ణయ్య | టి.శ్రీలత | వి.అర్జున్ కౌండిన్య | ఓ.గౌతమ్ రెడ్డి | శంకర్‌రావు | ఎన్.విజయభాస్కర్ | ఎం.ప్రసాద్ | డి.నవీన్ | పి.రాజు | జీ.కిష్టయ్య



కె.యాదయ్య | జి.నాగేశ్వర్‌రావు | కె.సరోజన | టి.వేణు | సీహెచ్.జయశ్రీ | గంగా భవాని | శంకర్‌రావు | బి.తిరుపతి | ఎల్.ఆదినారాయణ | ఎం.కరుణాకర్



పురందర్‌భట్ | జి.ఉపేందర్ | ఎస్.రవీందర్ | జె.పర్మేశ్వర్ | ఈ.వీరభద్రరావు | ఎం.భరత్ | బి.కుమారస్వామి | డి.మనోహరస్వామి | బి.కతలప్ప | డాక్టర్ జి.సదయ్య



డాక్టర్ ఇందిరదేవి | ఎండీ.యాకూబ్ | కె.సురేంద్రనాథ్ | బి.సామ్రాట్ | ఎస్.సరిత | వీ.శ్రీనివాస్‌రెడ్డి | ఎస్‌బీ.శ్రీనివాస్ | కె.కవిత | బి.రాజయ్య | సీహెచ్.చంద్రమౌళి



ఇ.ప్రేమలత | ఎల్.రమాదేవి | కె.జగదీశ్ | బి.హరిప్రసాద్ | ఎస్‌కే.ఖాజాపాషా | ఎండీ.హాషీం | వి.ఉమామహేశ్వర్ | ఆర్.వెంకటరమణ | ఎండీ.సాదిక్ | సీహెచ్.పవన్‌రెడ్డి



పి.శాంతిస్వరూప్ | కె.ప్రణతి | ఎం.సంపత్‌రావు | ఎం.సత్యాంజనేయప్రసాద్ | సుమన్ | సూర్యనారాయణ | వెంకటరాములు | కె.సుకుమార్ | ఎ.ప్రత్యూష | జి.కాలహస్తి



డి.స్వర్ణలత | జి.పద్మ | ఎ.విద్యారాణి | బి.మహేష్ | యాదగిరి | ఎస్.శేషాద్రి | డి.నాగరాజు | ఎల్.విజయ్‌కుమార్ | డాక్టర్ డీఎల్‌కే రెడ్డి | కన్నా పరశురాములు



ఎండీ.గౌస్‌పాషా | ఎండీ.సలీంపాషా | ఎండీ.అబ్బాస్ | రాజేందర్ | కనకయ్య | గట్టగల్ల సంజీవ | శంకర్ | కనకరాజు | ఏసీపీ సంజీవరావు | ఏసీపీ పద్మనాభరెడ్డి



విశ్వప్రసాద్ | కరీముల్లాఖాన్ | రాజేష్‌నాయక్ | వేణుగోపాల్ | శ్రీలత | ఎనమల్ల స్వర్ణలత | బేజాడి సిద్ధులు | కంసాని మమత | ఇల్లెందుల ప్రతాప్ | గోపాల్‌సింగ్

గుండెల నిండుగా.. జెండా పండుగ


భూపాలపల్లిలో వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న స్పీకర్, అధికారులు


ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్య ప్రదర్శన


హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వరంగల్ అర్బన్ జిల్లా స్వాతంత్ర్య దినోత్సవాల్లో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు


జనగామలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, కలెక్టర్ శ్రీదేవసేన

భూపాలపల్లిలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గొర్రెల పంపిణీ పథకంపై శకటం ప్రదర్శన



వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.. 'జనగణమన' గేయాలాపన విని ప్రతీ భారతీయుడి మది పులకరించింది.. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. వరంగల్ అర్బన్ జిల్లాలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, రూరల్ జిల్లాలో విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం ప్రత్యేక కార్యదర్శి బీపీ ఆచార్య, జయశంకర్ జిల్లాలో స్పీకర్ మధుసూదనాచారి, జనగామ జిల్లాలో ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.. ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలను ప్రదానం చేశారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా నిర్వహించిన శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

- ఉమ్మడి జిల్లాలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు
- జిల్లా కేంద్రాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు
- ఆకట్టుకున్న పోలీస్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాల ప్రదానం


జనగామలో పోతురాజు వేషధారణలో విద్యార్థి


హన్మకొండ పోలీస్ పరేడ్ మైదానంలో పోలీసు కవాతు


స్వాతంత్ర్య సమరయోధులను ఆప్యాయంగా పలకరిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి


ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫుడ్‌స్టాల్‌లో సకినాల ప్యాకెట్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం


హన్మకొండలో..


హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం కడియం


హన్మకొండ జేఎన్ఎస్‌లో రూరల్ జిల్లా వేడుకల్లో వికలాంగులకు ట్రై సైకిళ్లు అందజేస్తున్న శాసనమండలి విప్ రాజేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఎమ్మెల్యే ధర్మారెడ్డి


మహబూబాబాద్‌లో సాంస్కృతిక ప్రదర్శనతో అలరించిన హోలీ ఏంజెల్స్ విద్యార్థులను అభినందిస్తున్న బీపీ ఆచార్య, కలెక్టర్ ప్రీతిమీనా, ఎస్పీ కోటిరెడ్డి


మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవంలో విద్యార్థుల విన్యాసం

భూపాలపల్లిలో అగ్నిమాపక సిబ్బంది విన్యాసం


హన్మకొండలోని జేఎన్ఎస్‌లో వరంగల్ రూరల్ జిల్లా స్వాతంత్ర్య దినోత్సవాల్లో పోలీస్ పరేడ్


హన్మకొండ జేఎన్ఎస్‌లో రూరల్ జిల్లా వేడుకల్లో ఎలుకుర్తి పాఠశాల విద్యార్థుల విన్యాసం

భూపాలపల్లి పరేడ్ గ్రౌండ్‌లో అతిపెద్ద జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న దృశ్యం


జనగామలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 -4 -1 +1 -2 +1 -3 +1 -4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 6 4 2 1 3 5
C O U S I N N S O C U I
1 2 3 4 5 6 6 4 2 1 3 5
R E A S O N N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 12 1 21 7 8
S M I L E L A U G H
+1 +2 +3 +4 +5 +1 +2 +3 +4 +5
T O L P J M C X K M
20 15 12 16 10 13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 2 9 7
I C E B I G
-1 -2 -3 -1 -2 -3
H A B A G D
8 1 2 1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 3 8 1 9 18
T A B L E C H A I R
+1 +3 +5 +7+9 +1 +3 +5 +7+9
U D G S N D K F P A
21 4 7 19 14 4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : -----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూ్యరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం


కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : వధువు
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

జనగామ రూరల్ : మండలంలోని ఎర్రగొల్లపహడ్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చిర్ర సుగుణమ్మ కుటుంబాన్ని సోమవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొండం మధుసూదన్‌రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ. 3000ల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ పర్శరాములు, రమణారెడ్డి, మధు, చంద్రమౌళి, కరుణాకర్, వెంకటేశ్, పాలమాకుల కనకయ్యలు ఉన్నారు.

పేద విద్యార్థికి...

జఫర్‌ఘడ్ మండలానికి చెందిన సామల శరత్ అనే విద్యార్థికి పట్టణంలోని పద్మశాలి యువజన సంఘం రూ. 5000 ఆర్థిక సహాయం అందించింది. సంఘం జిల్లా అధ్యక్షుడు మోహనకృష్ణ భార్గవ్ మాట్లాడుతూ ప్రభుత్వం పద్మశాలి సామాజిక వర్గం పట్ల సవతి ప్రేమను కనబరుస్తోందన్నారు. ఎందరో యువకులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువులు మధ్యలో ఆపేసి కూలీలుగా మారుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకట్, ఉపాధ్యక్షులు సోమేశ్వర్, ఉమేష్, రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.

ఎనర్జీ సోలార్ ప్లాంట్‌లో స్వాతంత్ర్య వేడుకలు

బచ్చన్నపేట: బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామ శివారు కాశీనగర్ వద్ద గల శ్రీరామ్‌చరణ్ ఎనర్జీ సోలార్ ప్లాంట్‌లో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. నిర్వాహకులు వల్లభనేని చౌదరి ఆధ్వర్యంలో ఇంజనీర్లు, సిబ్బంది పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రజల పోరాట ఫలితమే తరిగొప్పుల మండలం'



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న టీజీడీవో సభ్యులు

తరిగొప్పుల: తరిగొప్పుల ప్రజల అలుపెరుగని 31 రోజుల పోరాట ఫలితమే తరిగొప్పుల మండల ఏర్పాటని టీజీడీవో కన్వీనర్ జంగ వీరయ్య అన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30సంవత్సరాల నుంచి ఆరాటపడి 31 రోజులు దీక్షలు చేసి సాధించుకున్న తరిగొప్పుల మండలానికి ఒక వ్యక్తి పేరును పెట్టే ప్రయత్నం సరికాదన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం నైతిక విలువలను మర్చిపోవద్దన్నారు. అనంతరం అంబేద్కర్ వి గ్రహం సాక్షిగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కోకన్వీనర్ వేణు, సాయి, శ్రీకాంత్, మణికంఠ, రఘు, రాజు, సురేష్ పాల్గొన్నారు.

'వెంకటతండాను బంజార గ్రామంగా పేరు మార్చాలి'



ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు

తరిగొప్పుల: తరిగొప్పుల మండలంలోని అంక్షాపూర్ గ్రామ శివారులో వెంకటతండ పేరును బంజారతండగా నామకరణ చేసిన తరువాతే జీపీగా ప్రకటించాలనీ విలీన తండాల గిరిజనులు డిమాండ్ చేశారు. వెంకట్ తండాలో విలీనం కాబోయే 7 తండాల గిరిజనులు మంగళవారం అంక్షాపూర్ గ్రామానికి చేరుకుని ర్యాలీ నిర్వహించి అనంతరం సర్పంచ్ ఎర్రోజు భిక్షపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుకాబోయే గ్రామ పంచాయితీకి ఒక వ్యక్తి పేరును కాకుండా సామూహికంగా ఉండేలా బంజార తండాగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముక్కెర బుచ్చిరాజు, ఎంపీటీసీ కృష్ణమూర్తి, గరిజన నాయకులు పూల్‌సింగ్, లచ్యా, రాజు, బాలు నాయక్, మహేందర్, శంకర్, కనుకరాజు,తదితరులు పాల్గొన్నారు.

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25
PVR FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20
INOX - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN SPB MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA MULTIPLEX KAPRA 10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
SV CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

జగదాంబ - ఘట్‌కేసర్ శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం సెలక్ట్ - మచ్చబొల్లారం

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN SPB MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00

Big Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

Big Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

MULTIPLEX BVK L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి

సాయిపూజ - సూరారం

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్

లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్

అభివృద్ధికి అంకితమవుదాం

- ఇది నిరంతర ప్రక్రియ
- అందరూ సహకరిస్తేనే సాధ్యం
- వ్యవసాయానికి త్వరలో 24 గంటల విద్యుత్
- జిల్లాలో హరితహారం అభినందనీయం
- సీడ్‌బాల్స్ తయారీలో దేశంలోనే అగ్రస్థానం
- 1141 డబల్‌బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు
- దీపావళిలోగా పట్టణంలో ఎల్ఈడీ బల్బులు
- కులవృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం
- ఎమ్మెల్సీ, విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు
- జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

జనగామ, ఆంధ్రజ్యోతి: అభివృద్ధి అనే నిరంతర ప్రక్రియలో అందరూ పరస్పరం సహకరించుకుంటూ బంగారు తెలంగాణ సాధనకు పునరంకితం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు అన్నారు. 70వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కలెక్టర్ శ్రీదేవసేన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం గత ఆర్థిక సంవత్సరంలో 21 శాతం ఆదాయ వృద్ధిరేటుతో దేశంలోనే అగ్రభాగాన నిలిచిందన్నారు. చిన్న జిల్లాలతోనే ప్రజలకు పాలన ఫలాలు అందుతాయని భావించి ప్రభుత్వం 10 జిల్లాలను 31 జిల్లాలుగా విభజించిందన్నారు. జనగామ జిల్లాలో మొదటి సారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామన్నారు. అడవుల శాతాన్ని 33 శాతానికి పెంచేందుకు జిల్లాలో 85 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అందరి భాగస్వామ్యంతో 1.50 కోట్ల సీడ్‌బాల్స్ తయారుచేసి దేశంలోనే జిల్లా అగ్రగామిగా ఉందన్నారు.



కులవృత్తులకు ప్రోత్సాహం..

కులవృత్తులను ప్రోత్సహించేందుకు గొల్ల, కురుమ, యాదవ కుటుంబాలకు ఇప్పటివరకు 11,000 మందికి గొర్రెల యూనిట్లు పంపిణీ చేశామన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు ఆదుకునేందుకు 123 చెరువులు, రిజర్వాయర్లలో రూ.2.29 కోట్ల చేపపిల్లలను నిల్వచేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ కార్యక్రమం కింద రూ.75116లు అందిస్తున్నామనానరు. కేసీఆర్ కిట్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగిందని, ఆసరా పథకం కింద వృద్ధులు, వితంతువులు, చేనేత, బీడీ కార్మికులు, కల్లుగీత కార్మికులకు ఫించన్లు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 1437 మంది ఒంటరి మహిళలకు నెలకు రూ.1000 ఫించన్ అందిస్తున్నామన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని ప్రారంభించామని, ప్రధానమంత్రి చేనేత ముద్ర పథకం కింద 159 మందికి రూ.60 వేల చొప్పున రుణాలు అందించామని అన్నారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం ఈ ఏడాది రూ.41.44 కోట్లతో వివిధ పథకాల కింద 1469 యూనిట్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

మిషన్ భగీరథ..

మిషన్ భగీరథ కార్యక్రమం కింద జిల్లాలో 22 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నిర్మించి 546 ఆవాసాలకు నీరందిస్తున్నామన్నారు. 31,986 సాదాబైనామా కొనుగోలు పత్రాలను క్రమబద్ధీకరించి సంబంధిత రైతులకు 13బీ పత్రాలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించామన్నారు. సమగ్ర రైతు సర్వేలో భాగంగా 1,13,587 మంది రైతుల వివరాలు సేకరించామన్నారు. జిల్లాలో వ్యవసాయం, అనుబంధ రంగాలకు 1196.42 కోట్లు కేటాయింమని, వ్యవసాయ రంగానికి త్వరలో 24 గంటల కరెంట్ ఇస్తామని తెలిపారు.

మిషన్ కాకతీయ..

మిషన్ కాకతీయ పథకంలో భాగంగా మొదటి దశలో రూ.61.51 కోట్లతో 165 చెరువులు, రెండో దశలో రూ.60.15 కోట్ల వ్యయంతో 153 చెరువులు, మూడో దశలో రూ.36.56 కోట్లతో 135 చెరువుల పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. జిల్లాలోని 110 చెరువులను దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటితో నింపుకొని తాగునీరు, సాగునీరు అందిస్తున్నామన్నారు. 10.78 టీఎంసీల సామర్థ్యంతో లింగంపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం ● చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలు..

గుడుంబా వృత్తిని వీడిన 21 మందికి పునరావాసం కల్పించామన్నారు. మైనారిటీ సంక్షేమం కింద జిల్లాలో ఒవర్సీస్ స్కాలర్ షిప్ పథకం ద్వారా రూ.60 లక్షలు, పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ కింద రూ.4.39 కోట్లు లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. జిల్లాలో 1048 స్వయంసహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ పథకం కింద రూ.31.90 కోట్లు రుణ ఆర్థిక సహాయం అందించామన్నారు. స్త్రీనిధి పథకం కింద రూ.8.12 కోట్ల రూపాయలు రుణాలు అందించామన్నారు. జిల్లాలో రూ.71.88 కోట్ల వ్యయంతో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కింద 1141 ఇండ్లను మంజూరు చేశామన్నారు. 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 3వ స్థానంలో నిలిచిన జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రణాళికలు రూపొందిచనట్లు తెలిపారు. 13 కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు జీవనైపుణ్యాలకు పెంపొందించే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, రెండు బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఒక మైనారిటీ పాఠశాలలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది ఇప్పటివరకు 72134 కుటుంబాలకు చెందిన 122902 కూలీలకు ఉపాధి కల్పించి రూ.37.53 కోట్ల వేతనాలు చెల్లించామని, పీఎంజీఎస్‌వై, నాబార్డు గ్రాంట్ నిధులు రూ.35.91 కోట్లతో చేపట్టిన 8 వంతెనలు, ఏడు రహదారుల పనులు నడుస్తున్నాయని తెలిపారు. జనగామ మునిసిపాలిటీని బహిరంగ మల విసర్జన రహిత మునిసిపాలిటీగా ప్రాథమిక ప్రకటన చేశామని, పట్టణ సుందరీకరణలో భాగంగా బస్టాండ్ చౌరస్తా అభివృద్ధికి రూ.10.43 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, దీపావళి వరకు పట్టణంలో 5వేల ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా జిల్లాకు రూ.40 కోట్లు మంజూరయ్యాయని, పెంబర్తి, పాలకుర్తి, జఫర్‌గడ్, ఖిలాషాపూర్ ప్రాంతాలను కలుపుతూ సర్క్యూట్ ఏర్పాటుకు క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్నాయని అన్నారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరిస్తే జనగామ జిల్లా అభివృద్ధిలో అగ్రభాగాన ఉంటుందన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ జి.ప్రేమలతా రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ బండ పద్మ, డీసీపీ వెంకన్న, ఏసీపీలు పద్మనాభరెడ్డి, సంజీవరావు, ఓఎస్డీ సదానందం పాల్గొన్నారు.

చివరి నిమిషంలో హాజరైన విప్

● ఎండలో విలవిలలాడిన విద్యార్థులు

జనగామ, ఆంధ్రజ్యోతి: స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు జెండావిష్కరణ మరో రెండు నిమిషాలు మాత్రమే ఉందనగా చేరుకున్నారు. హడావుడిగా వేదికపైకెక్కిన ఆయన అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి ఆ వెంటనే చివరి నిమిషంలో సరిగ్గా 9 గంటలకు జాతీయ జెండాను ఎగురవేశారు. 9.10 గంటలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వాహనంపై ముఖ్య అతిథి ఒక్కరే ఉండగా కలెక్టర్ శ్రీదేవసేన, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తదితరులు వేదికపైనే నిలుచొని గౌరవ వందనాన్ని స్వీకరించారు. 9.30 గంటలకు ఏసీపీ సంజీవరావు నేతృత్వంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం విప్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ముందే ముద్రించిన ప్రసంగ పాఠాన్ని ఆయన చదివి వినిపించారు. దాదాపు 20 నిమిషాల ప్రసంగం అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమాయ్యాయి. మొత్తం 19 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు. 11.15 గంటలకు అవార్డుల ప్రదాన కార్యక్రమం ప్రారంభించారు. క్రమ సంఖ్య ప్రకారం పేర్లను పిలిచినప్పటికీ వెనకా ముందు వచ్చి అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది. అనంతరం మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించి ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. గౌరవ వందనం కోసం వచ్చిన పోలీసులు, ప్రదర్శనలు తిలకించేందుకు వచ్చిన ప్రజలు ఎండకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

అవార్డులందుకున్న 'ఆంధ్రజ్యోతి' సిబ్బంది




అతిథుల నుంచి అవార్డు అందుకుంటున్న ఫొటోగ్రాఫర్ నాగఫణిరాజు, ఏబీఎన్ స్ట్రింగర్ పాపయ్య

జనగామ కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జనగామలో జరిగిన వేడుకల్లో ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ ప్రజ్ఞాపురం నాగఫణిరాజు, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్ట్రింగర్ ఉల్లెంగుల పాపయ్య అవార్డులు అందుకున్నారు. ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, కలెక్టర్ శ్రీదేవసేన, ఎమ్మెల్యే ఎం.యాదగిరిరెడ్డి, జేసీ వనజాదేవి అవార్డులు అందించి వారిని అభినందించారు.

నా అవార్డు తెలంగాణ ప్రజలకు అంకితం

సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

జనగామ, ఆంధ్రజ్యోతి: స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మంగళవారం గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ సాహితీ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం తొలిసారిగా తనకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ పురస్కారాన్ని తెలంగాణ ప్రజలకు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం తనకు ఈ అవార్డును ఇవ్వడం ఆనందంగా ఉందని, కలెక్టర్ శ్రీదేవసేన, సాంస్కృతిక కళాకారుడు జయరాజ్‌తో పాటు అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.